01ATP07F_01ATP07F.qxd 07-02-2025 PM 11:11 Page 1






# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 08 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# వైఎస్ జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన మాజీ మంత్రి, ఏపిసిసి మాజీ అధ్యక్షులు సాకే శైలజానాథ్

## - అదే దారిలో డిసిసి మాజీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి




వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్న డాక్టర్ శైలజానాథ్, వైసిపిలో చేరుతున్న జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా శింగనమల రాజకీయాలు రసవత్తంగా మారాయి. రాజకీయాల్లో శత్రువులు, మిత్రులు ఎప్పుడు అవుతారు మిత్రులు శత్రువులు ఎప్పుడు అవతారో చెప్పలేని పరిస్థితి. ఇన్నాళ్లా కాంగ్రెస్‌లో ఉంటూ వైఎస్.జగన్‌ను, వైసిపి నేతలపై విమర్శలు గుప్పించిన డాక్టర్ శ్రీశైలజానాథ్ శుక్రవారం వైసీపీ కండువా కప్పుకున్నారు. డా.శైలజానాథ్ వైసిపిలోకి రావడంతో ఆ పార్టీ బలం చేకూరినట్లు అయింది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ శైలజానాథ్ మంచి వాగ్దాటిగా, దూకుడుగా ముందుకెళ్లే వ్యక్తిగా గుర్తుంటుంది. శింగనమల స్థానంనుంచి 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీలో మంచి సంబంధాలు కొనసాగించారు. వైఎస్ఆర్ మరణం తర్వాత వైఎస్.జగన్ కొత్తపార్టీ పెట్టినా ఇప్పటి వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ వచ్చారు. కర్ణాటక తదితర రాష్ట్రాలోట్ల ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ పరిశీలకునిగా కూడా వెళ్లి విధులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షునిగా కూడా పని చేశారు. శింగనమల స్థానం నుంచి కాంగ్రెస్ తరపున ఐదు సార్లు పోటీ చేయగా రెండు సార్లు గెలుపొంది మూడు సార్లు ఓడిపోయారు. ఎన్నికలకు ముందే వైసిపిలో చేరాలని డాక్టర్ శైలజానాథ్ ప్రయత్నించినా అప్పట్లో ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా డాక్టర్ శైలజానాథ్, పిసిసి సభ్యుడైన మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కాంగ్రెస్ నుంచి వైసిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపి పెద్దిరెడ్డి,మిథున్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు అనంత వెంకటరామిరెడ్డి, వేంపల్లి సతీష్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, తలారి రంగయ్య, మేరుగ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాడుతా.. డాక్టర్ శైలజానాథ్:**

వైఎస్ఆర్‌సిపిలో చేరిన అనంతరం సాకే శైలజానాథ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ జగన్ నాయకత్వంలో పని చేస్తూ, ఎన్‌డిఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుని ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించుకున్నానన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా, పేదలకు వైద్య విద్య దూరంచేస్తున్నారన్నారు. గతంలో జగన్ విద్యారంగంలో చేసిన అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. రాయలసీమ జిల్లాల్లో రైతుల కష్టాలను కూడా చంద్రబాబు ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. మొక్కవోని ధైర్యంతో పని చేసే నాయకత్వం జగన్‌ది అన్నారు. అందుకే ఆయన నేతృత్వంలో పని చేసేందుకు, వైఎస్ఆర్ కాగ్రెస్ పార్టీలో చేరినట్లు సాకే శైలజానాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. శైలజానాథ్ మా వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీలోకి చరడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై ప్రజల్లోపెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చంద్రబాబు నిజస్వరూపం బయటపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైఎస్ఆర్‌సిపి పని చేస్తుందని అనేక మంది మా పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. రాయలసీమ కృష్ణా జలాలు తీసుకొస్తానని చంద్రబాబు చెబుతన్నది శుద్ధ అబద్ధమన్నారు. చంద్రబాబు 1996లో ఆ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పట్టించుకోలేదన్నారు. కానీ వైఎస్ ఆర్ సీఎం అయిన తర్వాత కృష్ణ జలాలను రాయలసీమకు అందించారని, అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. చంద్రబాబు రాయలసీమకు ద్రోహం చేశారన్నారు. జగన్ సిఎంగా రాయలసీమ అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకున్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం మా రాయలసీమకు మళ్లీ అన్యాయం చేస్తోందన్నారు.

# రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

**- కంది కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - కంది పంటకు మార్కెట్ కంటే రూ.1550 అదనంగా ధర ఇస్తున్నాం**

**- రైతులకు చెప్పిన గడువు కంటే ముందే డబ్బు జమ అవుతోంది - పంట కొనుగోలులో రైతులకు అధికారులు సహకరించాలన్న సునీత**





మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

.రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖల అధికారులు, స్తానిక టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు. కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత ఎమ్మెల్యే సునీత రైతులతో మాట్లాడారు. ఎకరాకు ఎంత ఖర్చు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది. నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలను ఆరా తీశారు. మార్కెట్‌లో ఎంత ధర ఉందన్నది తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం పెట్టడం వలన ఎంత మేర రైతులకు ఉపయోగకరమన్న విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. కంది పంటకు మార్కెట్‌లో ధరలు పడిపోయిన సమయంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. మార్కెట్‌లో క్వింటాల్‌కు కేవలం 6వేల రూపాయలు మాత్రమే దక్కుతోందని, అందుకే ప్రభుత్వం రూ.7550 మద్దతు ధర ప్రకటించిందన్నారు. దీని వలన రైతులకు క్వింటాల్ మీద 1550 రూపాయలు ఎక్కువగా వస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చాలా కేంద్రాలోట్ల రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. కందిలో తేమ 12 శాతం కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. రైతుల నుంచి పంట కొన్న తర్వాత నిర్ణీత గడువు కంటే తక్కువ టైంలోనే డబ్బు నేరుగా వారి ఖాతాల్లోకి జమ అవుతోందన్నారు. అధికారులు రైతులకు పూర్తిగా సహకరించాలన్నారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దళారీలు చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల గోడపత్రికలు ఆవిష్కరణ

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం గోడపత్రికలను అనంతపురం కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఆహ్వానపత్రిక కూడా జిల్లా కలెక్టర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అశ్వర్థ నాయక్, జనరల్ సెక్రటరీ ఎస్‌సి బాలానాయక్, కోశాధికారి బానోత్ చక్రేనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ స్టేట్ జనరల్ సెక్రటరీ బాలాజీనాయక్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగానాయక్, పూజారి రంగలాల్‌నాయక్, ఎం.శివశంకర్‌నాయక్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



శ్రీసేవాలాల్ మహారాజ్ ఉత్సవాల గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

# అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మారకపోతే చర్యలు తప్పవు

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక - ఐసిడిఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**

**- కేంద్రం సమయానికి తెరవాలి, టీచర్లు ఉండాల్సిందే..!**



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిడి వనజా అక్కమ్మ, సిడిపిఓలు లలిత, ధనలక్ష్మి, సూపర్‌వైజర్లు కొండమ్మ, విష్ణువర్ధిని, విజయలక్ష్మి, లీలావతి, ఝాన్సీ, జయశ్రీలు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఎన్ని అంగన్‌వాడీ భవనాలు ఉన్నాయి. అందులో ఎన్ని సొంత భవనాలు, ఎన్ని అద్దె భవనాలు, వాటికి ఎన్ని గ్రాంటులు వస్తున్నాయి. తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో తన దృష్టికి వచ్చిన కొన్ని ఫిర్యాదులు గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు ఏ మాత్రం సరిగా లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కంద్రాలు సమయానికి తెరవడం లేదన్నారు. కేంద్రాల్లో టీచర్లు ఉండకుండా ఆయాల మీద వదిలేసి వెళ్తున్నారని, ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటులు కచ్చితంగా ఏర్పాటు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కొత్త భవనాలను స్థల సేకరణ, నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో వసూళ్ల కలకలం

**- వివాదాస్పదంగా మారిన ఔట్ సోర్సింగ్ విలీన ప్రక్రియ వ్యవహారం - ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి లక్షల్లో వసూలు చేసిన ఉద్యోగ సంఘం నాయకులు - కొందరు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందిన వైనం**

**- నిబంధనలకు విరుద్ధంగా ఏళ్ళ తరబడి కాలేజి క్వార్టర్స్ లో ఉంటున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి**

**విడపనకల్లు ఫిబ్రవరి 07 ప్రభాత వార్త :**

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్లను కాంట్రాక్టు పద్ధతిలోకి విలీనం చేసే క్రమంలో భారీగా స్థాయిలో జరిగిన అక్రమ వసూళ్ళ, నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందిన వ్యవహారం బయటకు వచ్చింది. ఈ వ్యవహారంలో సంబంధిత ఉద్యోగ సంఘం నాయకులుగా కీలక పాత్ర పోషించిన ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, తమ సహచర ఉద్యోగులను కాంట్రాక్టు విధానంలోకి మార్చుతామని చెప్పి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఔట్ సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్లను కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చే ప్రక్రియలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తరపున నాయకులుగా వ్యవహరిస్తున్న వీరు,ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు సమాచారం. ఔట్ సోర్సింగ్ ఉద్యోగం నుండి కాంట్రాక్ట్‌లోకి విలీనం కోసం పదుల సంఖ్యలో ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి లక్షలాది రూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత రెండేళ్ల క్రితం, ఈ వ్యవహారంపై సంబంధిత ఫైల్ ప్రభుత్వానికి పంపించడంతో ఈ విషయాలు బయటి పడినట్లు సమాచారం. ఇందులో కొందరు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్ టెక్నీషియన్లు గా ఉద్యోగాలు పొందినట్లు తెలుస్తోంది. వీరి నియామక ఉత్తర్వుల కాపీలు, విద్యార్హతా ధృవీకరణ పత్రాలు మరియు అనుభవ ధృవపత్రాల మధ్య వ్యత్యాసాలు కనిపించడంతో ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించాలని నిర్ణయించింది. దీంతో కాంట్రాక్ట్ విలీన ప్రక్రియను తాత్కాలికంగా నిలిపి వేసినట్లు సమాచారం. ఈ పరిణామాలతో డబ్బులు చెల్లించిన ఉద్యోగులు తమ సొమ్మును తిరిగి ఇవ్వాలని ఆ నాయకులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో అందులో ఒక నాయకుడు ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు డబ్బులు కోల్పోయిన బాధితులు తమ సొమ్మును ఎలా వెనక్కి తెచ్చుకోవాలనే అయోమయంలో ఉన్నారు.. ఇందులో ఒక నాయకుడిది సొంతవూరు పక్క రాష్ట్రంలో ఉన్నప్పటికీ, విభజన సమయంలో అనంతపురంలోనే నిలిచిపోయి, అనధికారికంగా మెడికల్ కళాశాల క్వార్టర్స్ లో నివసిస్తున్న ఆయనపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎవరెవరు ఎంత మొత్తం చెల్లించారు, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందిన వారెవరూ? నాయకులు ఎవరెవరు ఎంత మొత్తం తీసుకున్నారు? అనే విషయాలపై విస్తృత దర్యాప్తు జరగాల్సి ఉంది. ప్రభుత్వం ఈ వ్యవహారంపై స్పష్టత ఇచ్చి , పూర్తి స్థాయి విచారణ జరపాలని, బాధితులకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందిన వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్య రావు వివరణ :** ఈ విషయం నా దృష్టికి రాలేదు. దళారి వ్యవస్థ ను ఎవరి నమ్మి మోస పోవద్దు. అటు వంటివి ఏవీ జరగవు. ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత ఉంది, జిల్లా ఉన్నతాధికారులు మరియు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. మీకు ఏవైనా సమస్యలు ఎదురైతే, దయచేసి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఔట్ సోర్సింగ్ విలీన ప్రక్రియ తన హయాంలో జరగలేదని, గతంలో జరిగిన వాటి గురించి పూర్తి వివరాలను సమీక్షిస్తున్నామని తెలిపారు."

# విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా ప్రణాళికలు రూపొందించాలి

## -జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ




మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ , పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

జిల్లాలో విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా ప్రణాళికలను రూపొందించాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ అధికారులను ఆదేశించారు. అనంతరరం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఉదయం 2024-25 సంవత్సరం జిల్లాలో మాక్ వ్యాయామాలు నిర్వహించడంపై, కరువు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన అంశాలపై ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కరువు సంభవించినప్పుడు సంసిద్ధత ప్రణాళికలు సమన్వయం, ప్రతిస్పందన వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సి వుంటుందన్నారు. రానున్న వేసవి పరిస్థితులను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలన్నారు. కరువు, తదితర విపత్కర పరిస్థితులపై జిల్లా యంత్రాంగాన్ని సిద్ధం చేసేందుకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేసేందుకు వాకీటాకీలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అవసరమైనప్పుడు డ్రోన్ల ద్వారా కూడా సేవలను అందించేలా చర్యలు చేపడతామన్నారు. వేసవిలో నీటి వనరులు ఎండి పోవడం జరుగుతుందని వ్యవసాయం, తాగునీటి సరఫరా నీటి కొరతకు ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి వినియోగ పరిమితులు, పరిరక్షణ చర్యలు, కరువు యొక్క మొత్తం స్థితి గురించి ప్రజలకు తెలియచేసేలా కమ్యూనికేషన్ వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సి వుందన్నారు. కరువు ప్రభావాలను తగ్గించడానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలను అభివృద్ధి చేయాల్సి వుంటుందన్నారు. డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ కరువు తదితర విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తగు సూచనలు జారీ చేయడం జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్‌డబ్ల్యుఎస్, ప్రజారోగ్యం, వైద్య ఆరోగ్యం, ఇరిగేషన్, ఫిషరీస్, డిఆర్‌డిఏ, డ్వామా, అగ్నిమాపక, పోలీస్, భూగర్భజల వనరులశాఖల వారు చేపడుతున్న కరువు నివారణ చర్యలను ఎన్‌డిఆర్ ఎఫ్ బృందానికి వివరించారు. వేసవికాలంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్, తదితర శాఖలు చేపట్టబోయే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ఎన్‌డిఆర్ ఎఫ్ సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ కరువు ప్రతిస్పందన ప్రణాళికల్లోని అంతరాలను గుర్తించడం, భవిష్యత్తు సంసిద్ధతను మెరుగుపర్చడానికి జిల్లాలోని వివిధ శాఖల అధికారులకు సిఫారస్ చేయాలని కోరారు. నిజమైన కరువు, ఎమర్జెన్సీ తలెత్తితే కమ్యూనిటీలు, ప్రభుత్వాలు, ఏజెన్సీలు త్వరగా సమర్థవంతంగా పనిచేయడానికి సిద్ధంగా వున్నామని నిర్ధాంచుకోవడానికి డ్రాట్ మాక్‌ఎక్సర్సైజ్ సమావేశాలను నిర్వహించి వారు చేపడుతున్న చర్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గతంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను గురించి సమావేశంలో పాల్గొన్న అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. పోలీసుశాఖలో ఎన్‌డిఆర్ ఎఫ్‌లో 30 మంది శిక్షణ పొందిన సిబ్బంది వున్నారని ఆ శాఖలో అదనంగా సిబ్బందికి శిక్షన అవసరమైతే అందించేందుకు ఎన్‌డిఆర్ ఎఫ్ సిద్ధంగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఏడిఇ రామకృష్ణ, పశుసంవర్ధకశాఖ, ఫిషరీస్, ఆర్‌డబ్ల్యుఎస్, ప్రజా ఆరోగ్యం, ఎన్‌డిఆర్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రవినాయక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జెసి కుటుంబీకులు శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

## - అమ్మవారికి బంగారు తాబేలు, బంగారు పల్లెం బహుకరణ




ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నేత జెసి పవన్‌రెడ్డి,

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీశైలం భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి దేవస్థానం లో శుక్రవారం జెసి కుటుంబం ఆధ్వర్యంలో భ్రమరాంబిక అమ్మ వారికి బంగారు తాబేలు, బంగారు పళ్లెంని సమర్పించారు. ఈ సందర్భంగా జెసి కుటుం బీకులు అందరూ పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, టిడిపి నేత జేసి పవన్‌రెడ్డి దంపతులు, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి దంపతులు, ఇతర మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మద్దతుదారులు పాల్గొన్నారు.



02ATP27_02ATP27.qxd 07-02-2025 PM 10:23 Page 1



## మున్సిపల్ చైర్మన్‌కు సన్మానాలు



సన్మానిస్తున్న వీరశైవ సంఘం

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా ఇటీవల ఎన్నికైన రమేష్ కుమార్ కు ప్రతిరోజు సన్మానాలు జోరుగా జరుగుతున్నాయి. ముద్దిరెడ్డిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఉదయం రమేష్ నివాసానికి వెళ్లి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పామిశెట్టి శేఖర్, మంచాల మారుతి, పల్లా లక్ష్మి కుమార్, ఎసి నాగరాజు, పురిడి మంజు, డిసి



ముద్దిరెడ్డిపల్లి టిడిపి నాయకుల సత్కారం

రఘునాథ్ మొదలగువారు ఉన్నారు. అదేవిధంగా హిందూపురం వీరశైవ సంఘం అధ్యక్షులు అనిమిశెట్టి వీరభద్రప్ప ఆధ్వర్యంలో రమేష్ ను మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం నందు సత్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి సంపత్, రమేష్, ప్రభు కుమార్, మంజు, లోకేష్, ఈశ్వరప్ప మొదలగువారు పాల్గొన్నారు.

## నారాయణ విద్యార్థుల ప్రతిభ

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని పాండురంగ నగర్ లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు నాసా యుఎస్ఏ ఫెడరల్ ఏజెన్సీ నిర్వహించిన ప్రాజెక్టులలో భాగంగా నారాయణ పాఠశాల విద్యార్థులు లైవ్ ఇన్ హెల్తీ స్పేస్ అనే ప్రాజెక్టును నిర్వహించారు దీనికి అంతర్జాతీయ స్థాయి ద్వితీయ బహుమతి అందింది ఈ మేరకు ప్రతిభ కనపరచిన విద్యార్థులను పాఠశాల ఏజీఎం రమేష్ బాబు, ప్రిన్సిపల్ రాజేష్, ఏవో నవీన్ కుమార్, సిబ్బంది అభినందించారు ఈ సందర్భంగా ఏజీఎం రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో అంతరిక్ష పరిజ్ఞానం పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం సంతోషకరమని తెలిపారు

## మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్‌గా ఆర్ రామాంజనేయులు.

**బొమ్మనహల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

బొమ్మనహాల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గ నియమించి నందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం, జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డికి మరియు రాయదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి కి ఆర్ రామాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు.మరియు బొమ్మానహాళ్ మండలం నాయకులకు, జడ్పిటిసి,ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులకు సభ్యులు, వార్డ్ మెంబర్లకు మండల వివిధ అనుబంధ విభగాల, అధ్యక్షులకు, వైఎస్ఆర్సిపి నాయకుల కు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి నా పైన నమ్మకం ఉంచి నన్ను బొమ్మానహాళ్ మండల కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు నేను పార్టీకి ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి మండలంలో అందుబాటులో ఉండి.ప్రజాసేవలో ఉంటానని నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు తెలియజేశారు.

## జగన్‌ను కలిసిన వేణురెడ్డి



జగన్ తో వేణురెడ్డి

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు బెంగుళూరుకు వచ్చారు దీంతో హిందూపురం వైఎస్ఆర్సిపి ముఖ్య నేత వేణు రెడ్డి బెంగళూరులో మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు అనంతరం హిందూపురం మున్సిపాలిటీలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై జగన్ ఆరా తీసినట్లు సమాచారం.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**



విరాళం అందజేస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని గాంధీ కూడలి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి కేబి బాలచంద్ర కుమారుడు అశ్విన్ శుక్రవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు 2,1,116 రూపాయలను విరాళంగా అందజేశారు దీంతో విరాళం అందించిన దాతను శాశ్వత సభ్యత్వంగా నమోదు చేశారు ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దాత అశ్విన్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు మండల వైకాపా నూతన మండల అధ్యక్షుడిగా హనుమంత రాయుడు

**కంబదూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**





మండల అధ్యక్షుడు హనుమంత రాయుడు, పట్టణ అధ్యక్షుడు వడ్డే వెంకటప్ప

కంబదూరు వైకాపా పట్టణాధ్యక్షుడిగా వడ్డె వెంకటప్పను , కంబదూరు రూరల్ వైకాపా అధ్యక్షుడు గా కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి , నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జగనన్న అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీడీపీ మండల కన్వీనర్

**బ్రహ్మసముద్రం.ఫిబ్రవరి.7 ప్రభాతవార్త**



కందులు కొనుగోలు ప్రారంభిస్తున్న కన్వీనర్

మండల కేంద్రం లో కందులు కొనుగోలు కేంద్రాన్ని కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములుమాజీ మండల కన్వీనర్ రాజశేఖర్, శుక్రవారం ప్రారంభించారు. టీడీపీ మండల కన్వీనర్ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ మార్క్ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కనీస మద్దతు ధర రూ.క్వింటాలుకు7550 మద్దతు ధర ప్రకటించడం జరిగిందనీ అదేవిధంగా కొనుగోలు చేస్తున్నారని అన్నారు. కావున రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక పక్క అభివృద్ధి చేస్తున్నారు. మరో పక్క సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు గారు మాత్రమే చేయగలరు అని ప్రజలందరికీ నమ్మకం ఉందన్నారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు, చేపడుతు న్నారని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు.ఎంపిడిఓ నంద కిషోర్.మాజీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి కార్డ్‌ఎన్‌జిఒ ఆర్గనైజర్‌నిర్మలారెడ్డి సిఈఓ కే.రామ లక్ష్మి. ఏఈఓ మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది, మండల అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి..

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న బి. మోహన్‌నాయక్.

కళ్యాణదుర్గం పట్టణం లోని గురుకుల పాఠశాలలో నీ ఆవరణంలలో హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం బి. మోహన్‌నాయక్ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలలో చేర్చాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కాలం నుండి వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలనే నిర్ణయాన్ని ప్రక్కన పెట్టి ముందు మీరు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజల సంక్షేమ పథకాలు, విద్యార్థులకు, తల్లికి వదనం, వసతి దీవెన ఫీజురింబర్ మెంట్ విద్యార్థులకు అందక విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయన్నారు. గిరిజన గురుకులాలు, హాస్టల్స్, పాఠశాలల కొత్త భవనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు, మహిళలు, బాలికలపై రోజు రోజుకు లైంగిక, అత్యాచారలు, మిస్సింగ్ కేసులు పెరిగిపోతఉన్నాయని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని, స్వాతంత్రం వచ్చి 78సంవత్సరాలు దాటిన గిరిజన తండాల్లోని సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.


## ఈనెల 12వ తేదీ వరకు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**బ్రహ్మసముద్రం జనవరి 7 ప్రభాతవార్త**

మండలంలో అర్హత కలిగిన బిసి మరియు కాపుకార్పరేషన్ రుణాలకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి వ్యక్తిగత ఎంప్లాయిమెంట్ పథకం కింద రుణాలను అందించడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో నందకిషోర్ తెలిపారు.ఈనెల12 తేదీ వరకు కాపు కార్పొరేషన్ రుణాలు,బిసి కార్పొరేషన్ రుణాలు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగలఅభ్యర్థులు ఆన్లైన్‌ద్వారా దరఖాస్తుచేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## మండల కన్వీనర్‌ఎమ్మెస్ హనుమంతరాయుడు

**శెట్టూరు. ఫిబ్రవరి 7. ప్రభాతవార్త.**



నూతన మండల కన్వీనర్

వైఎస్ఆర్సిపి నూతన మండల కన్వీనర్‌గా ఎమ్మెస్ హనుమంతరాయుడుని వైఎస్ఆర్సిపి పార్టీ నియమించింది. ఈ సందర్భంగా నూతన మండల కన్వీనర్ మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి పార్టీ. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మరియు కళ్యాణదుర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ తలారి రంగయ్య. కు ధన్యవాదాలు తెలియజేశారు తర్వాత తనను పార్టీ ఎంపిక చేసినందుకు పార్టీ విధి విధానాల అనుగుణంగా నడుచుకుంటానని మండల వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మండల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## భావ వ్యక్తీకరణ సామర్థ్యం ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు**

**ఉచిత వేసవి కాల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఇంగ్లీషు భాషలో భావవ్యక్తీకరణ సామర్థం నైపుణ్యం ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అవకాశాలు ఉంటాయని ఇంగ్లీష్ లెటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ త్రివిక్రమరావు అధ్యక్షతన 9,10 వ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ వేసవి ఉచితశిక్షణ శిబిరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంగ్లీష్ లెటర్స్ అసోసియేషన్ సభ్యులు వెంకట లక్ష్మయ్య, శ్రీనివాసనాయుడు,లింగప్రసాద్ తదితరులు మాట్లాడుతూ నేడు గ్లోబలైజేషన్ కారణంగా ప్రపంచం చిన్నదిగా మారిపోయిందని, ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే పరిస్థితులు విస్తరించాలని, మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందుకునేందుకు ప్రపంచభాష ఇంగ్లీష్‌లో భావవ్యక్తీకరణ సామర్థం మెండుగా ఉంటే అద్భుతమైన అవకాశాలను అందుకోవచ్చుని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలలో 9 10 తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పట్ల అవగాహన కల్పించి సులభంగా ఇంగ్లీష్ భాషలో మాట్లాడి సామర్థ్యాన్ని పెంచేందుకు ఏప్రిల్ 24వ తేదీ నుండి నెల రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ అనే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గతంలో ప్రయోజనం పొందిన విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడడానికి నాడు కమ్యూనికేషన్ స్కిల్స్ లో వారు పెంచుకున్న సామర్థమే కారణమని తెలిపారు. కనుక గ్రామీణ ప్రాంత విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఉచిత వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల అధ్యాపక బృందం విశ్రాంత ఉపాధ్యాయుడు భగవాన్దాస్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా పేదల బియ్యం అక్రమ రవాణా..!

**- ఉరవకొండ కేంద్రంగా విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ వ్యాపారం - రోజుకు టన్నులకొద్ది బియ్యం కర్నాటక ప్రాంతానికి తరలిపోతున్న వైనం - రవాణాను అడ్డుకోవాల్సినవారే అడ్డంకులు లేకుండా సాగనంపుతున్న దైన్యం - తీవ్ర ఒత్తిడులు వచ్చినపుడు 10, 20 క్వింటాళ్లు మాత్రమే పట్టుకొంటున్న వైనం - అక్రమ వ్యాపారంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు మిలాఖత్**





పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం దృశ్యం (ఫైల్‌ఫోటో), రాయితీ బియ్యం రవాణాలో పట్టుబడిన బొలేరో లగేజీ వాహనం (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రాంతంలో పేదల (రాయితీ) బియ్యం అక్రమ రవాణా వ్యాపారం ఇటీవలి కాలంలో విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతిరోజూ ఉరవకొండ కేంద్రంగా టన్నుల కొద్ది బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటిపోతోంది. వ్యాపారులు కొందరు ఎఫ్‌పీ షాపుల డీలర్లు, పేదల నుంచి బియ్యం కొనగోలుచేసి వాటిని ప్లాస్టిక్ సంచుల్లోకి మార్చి కర్నాటక ప్రాంతానికి తరలించి అక్కడ అధిక ధరకు విక్రయించి లక్షలాది రూపాయలు సంపాధించుకొంటున్నారు. గత ఐదారు నెలలుగా ఊపందుకున్న ఈ వ్యారంలో అధికార పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీకు చెందిన చెందిన కొందరు, పలుకుబడి కల్గిన నాయకులు ఉండటం విశేషంగా చెప్పాలి. అక్రమ రవాణా వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన వారే నెల మామూళ్లకు కక్కుర్తిపడి బియ్యం రవాణాకు అన్ని అడ్డంకులు తొలగిస్తూ సాగనంపుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరైనా అక్రమ బియ్యం రవాణా గూర్చి సమాచారం అందించినా పట్టించుకోరన్న విమర్శలు లేకపోలేదు. అక్రమ బియ్యం రవాణాకు రెడ్ కార్పెట్ పరుస్తూ అధికారులు కొందరు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని బహిరంగ విమర్శలున్నాయి. ఎక్కువ ఒత్తిడులు వచ్చినపుడు తూతూ మంత్రం గా దాడులుచేసి కేవలం 10, 20 క్వింటాళ్ల బియ్యం మాత్రం పట్టుకొని నామమాత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకొంటున్నారన్న విమర్శలున్నాయి. వివరాల్లోకి వెళితే... దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలు మూడుపూటలాఅన్నం తినాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్‌కార్డు కల్గినప్రజలకు కరోనా సమయం నుండి ఉచితంగా బియ్యం అందిస్తోంది. అయితే చాలావరకు పేదలు ఆబియ్యాన్ని సది్వనియోగం చేసుకొంటుండగా రేషన్‌కార్డు పొందేందుకు అర్హత లేకపోయినా పొందినవారు, మరికొందరు బడా వ్యక్తులు వారి కార్డులకొచ్చిన బియ్యాన్ని బహిరంగంగానే వ్యాపారులకు విక్రయించుకొంటున్నారు. వ్యాపారులు సాయంత్రం వేళల్లో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని వీధుల్లో తిరిగి బియ్యం విక్రయించే వారికి ముందుగా డబ్బులు చెల్లించి ఖాళీ సంచులను సరఫరా చేయడం అర్ధరాత్రి దాటిన తరువాత ఇంటింటి నుండి బియ్యం బస్తాలను సేకరించి ఆటోలు, చిన్నపాటి లగేజీ వాహనాల్లో ఒకచోటికి (మెయిన్ పాయింటుకు) చేర్చడం అక్కడి నుండి ఐచర్, లారీల్లోకి బియ్యం బస్తాలను లోడ్‌చేసి గమ్య స్థానాలకు చేర్చడం పరిపాటిగా మారిపోయింది. ఇందుకోసం బియ్యం వ్యాపారులు, ఉరవకొండ పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల గోదాములు సైతం ఏర్పాటు చేసుకొన్నట్లు సమాచారం. ఉరవకొండలో బియ్యం వ్యాపారాన్ని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు కలిసి నిర్వహిస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. రాయితీబియ్యం అక్రమరవాణాను నెల వారి మామూళ్లు తీసుకొంటూ అధికారులు కొందరు ప్రోత్సహిస్తున్నారని మేమెప్పుడైనా బియ్యం పట్టుకొని వస్తే మాపై ఒత్తిడితెచ్చి వదిలేసేలా చేస్తున్నారని పోలీసు సిబ్బంది కొందరు బహిరంగానే వాపోతున్నారు.

ఇక్కడ నుంచి రెడ్ కార్పెట్ పరిచి సాగనంపిన రాయితీ బియ్యాన్ని దాదాపు పక్షంరోజులక్రితం విజిలెన్స్ అధికారులు బెలు గుప్ప మండలంలో పట్టుకున్న విషయం తెలి సిందే. ఈ క్రమంలోనే పట్టణంలో గురువారం తెల్లవారుజామున రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు నైట్ బీట్‌లోవున్న పోలీసు సిబ్బంది అడ్డుకొని స్టేషన్‌కు తరలించగా బియ్యం వ్యాపారి అక్కడికి చేరుకొని పోలీసు సిబ్బందితో వాగ్వివాదానికి దిగి మావద్దడబ్బులు తీసుకొంటూ మా బియ్యాన్నే పట్టుకుంటారా అంటూ గొడవపడి పోలీసు సిబ్బందికి అధికారులతో ఒత్తిడి చేయించి పట్టుకున్న బియ్యాన్ని వాహనంతోపాటు విడిపించుకొని వెళ్లడం పోలీసులకు, రాయితీ బియ్యం అక్రమ వ్యాపారుల మధ్యగల అవినాభావ సంబంధానికి అద్దం పడుతోందని చెప్పవచ్చు. బియ్యం వ్యాపారులు భయం, జంకు లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కే వచ్చి లావాదేవీలు చేసుకొంటున్నారని వారిని నియంత్రించే వారే లేకుండా పోయారని విమర్శలున్నారు. అధికార పార్టీ నాయకులందరూ మా గుప్పెట్లో ఉన్నారు..మమ్మల్ని ఎవరూ ఏమీ చేసుకోలేరని కొందరు పోలీసు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**కొరవడిన విజిలెన్స్ అధికారులు నిఘా:**

ఉరవకొండ ప్రాంతంలో విచ్చలవిడిగా పెద్దఎత్తున రాయితీ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం కొనసాగుతుండగా ఆకస్మిక దాడులు నిర్వహించి పేదల బియ్యం తరలింపును అడ్డుకోవాల్సిన విజిలెన్స్ అధికారులు నిఘా కొరవడినట్లు తెలుస్తోంది. ఇటీవల ఉరవకొండ ప్రాంతంలో వ్యాపారం ఊపందుకున్నా విజిలెన్స్ అధికారులు ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో ఎక్కడా దాడులు నిర్వహించిన దాఖలాలే లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**కేసులపై వ్యాపారుల్లో కానరాని భయం:**

బియ్యం అక్రమ రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడినా కేవలం 6ఎ కేసులు మాత్రమే నమోదుచేసి చేతులు దులుపుకొంటుండటంతో రాయితీ బియ్యం అక్రమ వ్యాపారుల్లో భయం లేకుండా పోయిందని తెలుస్తోంది. పలుమార్లు ఏ వ్యాపారైనా అక్రమ బియ్యం రావాణాలో పట్టుబడితే అతనిపై పలు సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు, పీడీ యాక్టు కేసులు నమోదు చేయాల్సి ఉండగా ఇక్కడ వాటి ఊసే లేదని తెలుస్తోంది. 6ఎ కేసుల్లో బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడిన వాహనాలు, వ్యాపారులు కూడా సునాయాసంగా బయటకు వచ్చే వెసులుబాటు ఉండటం విశేషం.

# క్రిష్ణదేవరాయ నిర్మితం.. నరసింహుని దేవాలయం...

**- భక్తుల పాలిట కొంగు బంగారం...నరసింహస్వామి - ఈ నెల 10వ తేదీ నుండి 29వ బ్రహ్మోత్సవాలు**







స్వామివారి ఆలయ గోపురం, ఆలయ గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ,నరసింహస్వామి మూలవిరాట్

**రాయదుర్గం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలుకా మల్లాపురం గ్రామ పంచాయితీ పరిధిలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని విజయనగర సామ్రాజ్యం రారాజు శ్రీకృష్ణ దేవరాయులు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. హంపి విజయనగర సామ్రాజ్యం రాజుగా పాలించిన సమయంలో సామ్రాజ్య విస్తరణలో బాగంగా పెనుకొండ సంస్థానానికి సందర్శనంగా వచ్చిన సమయంలో అనంతపురం జిల్లాలో పలు వైష్ణవ దేవాలయాలను నిర్మించారని, ఆ కోవలోనే మల్లాపురం విప్రమలై లక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మించారని ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ పేర్కొంటున్నారు. గతంలో ఆలయం పూర్తిగా అడవిలో ఉండటం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో రాయదుర్గం పట్టణానికి చెందిన రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో కమిటి ఏర్పాటుచేసి జీర్ణోధారణ పనులు చేపట్టి ఆలయంలో నవర నరసింహస్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తుల విరాళాలతో ఆలయం జీర్ణోధారణ పనులు వేగంగా జరిగాయి.

**ప్రతి ఏటా మాఘ పౌర్ణమికి స్వామివారి " బ్రహ్మరథోత్సవం"....** ప్రతి సంవత్సరం మాఘమాసం పౌర్ణమి రోజున శ్రీ నరసింహస్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ ఈ మూడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో మొదటి ద్వజారోహణ, రెండవ రోజు కళ్యాణోత్సవం, మాలాధారణ, ఉచిత వివాహాలు నిర్వహిస్తున్నట్లు, మూడవ రోజు స్వామివారి బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తారు.

**ప్రతి ఏడాది శ్రావణమాస పూజలు.....**

ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే శనివారాలు లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పల్లకిసేవ, గరుడ వాహనం, ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వామివారు తెలిపారు. దీంతో పాటు సుబ్రహ్మణ్య సష్టి, నరసింహ జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గతంలో కాలవ శ్రీనివాసులు ఎంపిగా ఉన్న సమయంలో ఆలయానికి విద్యుత్ సౌకర్యం, మంత్రిగా ఉన్న సమయంలో నూతన తేరు లాగుటకు సిమెంట్ రోడ్డును ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం కళ్యాణమంటపం నిర్మాణ దశలో ఉంది. మూడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్‌గా చిన్న మచ్చన్న

**బెలుగుప్ప, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ చిన్న మచ్చన్న

బెలుగుప్ప మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్‌గా రెండోసారి కూడా చిన్న మచ్చనన్ను అధిష్టానం ఎంపిక చేయడం పట్ల మండల వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు చిన్న మచ్చన్న మాట్లాడుతూ.. మా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డిలు నా పట్ల దయ ఉంచి ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండలానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు, సలహాల సూచనల మేరకు అందరినీ కలుపుకుని ముందుకెళ్తానని తెలిపారు. మరోసారి ఉరవకొండ నియోజకవర్గ విశ్వేశ్వర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## రీ సర్వే పనులను పరిశీలించిన ఆర్డిఓ వసంతబాబు

**బెలుగుప్ప, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో తగ్గపర్తి గ్రామంలో రీ సర్వే పని చేసిన పనులను కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంత బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. తగ్గపర్తి గ్రామంలో భూ సమస్యలపై ఎలాంటి అంతరాయం కలగకుండా రీ సర్వే చేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఆర్డిఓ వసంత బాబు

## అశ్వత్‌రెడ్డి తల్లి పాడెమోసిన మాజీ ఎమ్మెల్యే కాపు

**గుమ్మఘట్ట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:**



అశ్వత్‌రెడ్డి తల్లి పాడెను మోసుకును వెళ్తున్న కాపు రామచంద్రారెడ్డి

మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన అశ్వత్ రెడ్డి మాతృమూర్తి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆ గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొని శ్మశానం వరకు ఆమె పాడెను మోసి అత్యంక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి ఇంటిలో చోరీ

**గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

పట్టణంలోని తురకపల్లి రోడ్డులో నివాసం వుంటున్న రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి తిప్పయ్య గృహంలో చోరీ జరిగింది. ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి ఊరికి వెళ్లివుండగా శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. గుర్తుతెలియని అగంతకులు ఇంటిలోకి చొరబడి ఇంటిలోని బీరువాలో వున్న వస్తువులను చిందరవందరగా పడవేసి వెళ్లిపోయారు. కుటుంబ యజమాని అందుబాటులో లేకపోవడంతో పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగి ఇంటిలో చోరీ జరిగిన దృశ్యం →



# విధేయతకు పట్టణ కట్టిన వైసీపీ

## వైసీపీ పట్టణ రూరల్ కన్వీనర్లుగా ఎన్నికైన నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావటమే మా లక్ష్యం

పామిడి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త

వైసీపీ ఆవిర్భావం నుండి విధేయులుగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్‌లను పట్టణ రూరల్ కన్వీనర్లుగా ఎన్నిక చేసిన అధిష్టానవర్గం విధేయతకు పట్టం కట్టినట్లైంది. వైసీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావటమే మా లక్ష్యమని ఆపార్టీ పట్టణ రూరల్ కన్వీనర్లుగా ఎన్నికైన నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణ నాయక్‌లు అధిష్టానవర్గం అందించిన నియామక ఉత్తర్వులను శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు.

పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని మమ్మల్ని పట్టణ రూరల్ కన్వీనర్లుగా నియమించటమే అందుకు నిదర్శనం అన్నారు. జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గుంతకల్లు ఎమ్మెల్యే గా వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి అలుపెరుగని కృషి చేస్తామన్నారు. పార్టీ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ జగన్మోహన్‌రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసంక్షేమం కార్యకర్తల అభ్యున్నతికి పాటుపడుతామని వెల్లడించారు.



నాగూర్ ఈశ్వర్‌రెడ్డి



రమావత్ రామకృష్ణనాయక్

ఇదిలా వుండగా పట్టణ రూరల్ కన్వీనర్లుగా ఎన్నికైన నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమా వత్ రామకృష్ణనాయక్ లను ఎంపిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీ టీసీ సభ్యురాలు లా వనూరు శోభామధు సూద న్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్న కేశరెడ్డి, మాజీ ఎంపిపి పాళ్యం నారాయ ణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావ నూరు మధుసూ దన్‌రెడ్డి, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్టారెడ్డి అభినందనలు తెలియజేశారు.

# కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాప్తాడు టిడిపి ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళీ

రాప్తాడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని మరూరు గ్రామంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల టిడిపి ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపి మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని మరుర్ గ్రామంలో ప్రారంభించడం జరిగిందని, రైతులు దళారుల భారిన పడకుండా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7550 ప్రకటించడం జరిగిందని అదే విధంగా కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక పక్క అభివృద్ధి చేస్తూ, మరో పక్క సంక్షేమం అభివృద్ధి చేయగలరని ప్రజలందరికీ నమ్మకం ఉందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఏఈ, మండల కన్వీనర్‌పంపు కొండప్ప, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, టిడిపి సీని యర్ నాయ కులు సాకే నారాయణస్వామి, మండల టిడిపి నాయకులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, మండల అధికారులు, రైతులు పాల్గొ న్నారు.



కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భిస్తున్న రాప్తాడు టిడిపి ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళీ

# డీఈఓ దృష్టికి రాయదుర్గం మోడల్ స్కూల్ అక్రమాలు...!

## ఎన్ఎంఎంఎస్ ఉచిత కోచింగ్‌కు ఫీజు వసూళ్లు చేసిన ఆ నలుగురు టీచర్లు - అన్నంలో పురుగులు వస్తున్నాయని తింటుంది సగం మందే - కానీ అందరు విద్యార్థులు తినట్లు రికార్డుల్లో నమోదు చేస్తున్న వైనం - టీచర్లు తరగతులకు రారని విద్యార్థులు సోషల్ ఆడిట్ అధికారులకు ఫిర్యాదు - విద్యార్థులతోనే పరీక్షల పత్రాలను కూడా దిద్దిస్తున్న వైనం - బాలికల హాస్టల్లోకి రాత్రి వేళల్లో పురుష టీచర్లు వెళ్తున్నారని ఆరోపణ - .డిప్యూటి డీఈవోను విచారణకు ఆదేశించిన డీఈవో ఎం. ప్రసాద్ బాబు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఆ మోడల్ స్కూల్లో కొందరు టీచర్లు తరగతులకు వెళ్లకపోవడం, విద్యార్థులతో పేపర్లు దిద్దించడం, ఎన్ఎంఎంఎస్ ఉచిత కోచింగ్‌కు డబ్బులు వసూళ్లు చేయడం, మధ్యాహ్న భోజనం అందరు తినకపోయినా తినట్లు రికార్డుల్లో నమోదు చేయడం లాంటి అవినీతి, అక్రమాలు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి వెళ్ళింది. దీంతో ఆయన గుత్తి డిప్యూటీ డీఈవోను విచారణకు ఆదేశించారు. అనంతపురం జిల్లా రాయదుర్గం మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు దాదాపు 700 మంది విద్యార్థులు చదువుతున్నారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం ఉచితంగా ఎన్ఎంఎంఎస్ శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అక్కడ పనిచేసే పీఈటీ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి), మరో ముగ్గురు టీచర్లు కలిసి గత కొంత కాలంగా ప్రైవేట్‌గా కోచింగ్ సెంటర్‌ను నడుపుతున్నారు. మోడల్ స్కూల్‌లో చదివే 8వ తరగతి విద్యార్థులకు స్కూల్‌లోనే ఉచితంగా ఎన్ఎంఎంఎస్ కోచింగ్ ఇవ్వాలని విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ నలుగురు టీచర్లు కుమ్మక్కై మోడల్ స్కూల్ విద్యార్థులకు కూడా ఆ ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లోనే ఎన్ఎంఎంఎస్ శిక్షణ ఇస్తూ ఒక్కొక్కరితో దాదాపు రూ.3000 చొప్పున ఫీజు వసూళ్లు చేసినట్లు పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే కొన్ని రోజుల తర్వాత ఆ ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌ను మూసివేసి ఫీజు తీసుకున్న దాదాపు వంద మంది విద్యార్థులకు మోడల్‌స్కూల్‌లోనే కొన్ని రోజులు శిక్షణ ఇవ్వడం గమనార్హం. భయట విద్యార్థులకు కూడా మోడల్‌స్కూల్‌లోనే శిక్షణ ఇచ్చినట్లు అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో కూడా రికార్డు అయింది. అంతే కాకుండా మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని సగం మంది విద్యార్థులు మాత్రమే తింటున్నప్పటికీ అందరు విద్యార్థులు భోజనం తింటునట్లు సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేసి ఆ నలుగురు టీచర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. అంతే కాకుండా ఎన్ఎంఎంఎస్ రెన్యువల్స్‌కు కూడా రూ.250 చొప్పున వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. అంతే కాకుండా ఆ నలుగురిలో ముగ్గురు టీచర్లు తరగతులకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పడం లేదని, వేర్వేరుగా ఉండాల్సిన ఏ,బి సెక్షన్లను ఒకే సెక్షన్‌గా మార్చుతున్నారని, టీచర్లు దిద్దాల్సిన పరీక్షల పత్రాలను కూడా విద్యార్థులతోనే దిద్దిస్తున్నారని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. అంతే కాకుండా ఇటీవల ఓ టీచర్ ఏ రోజు తరగతులకు రారని ఒక విద్యార్థి ఫిర్యాదు చేసినందుకు దానిని మనసులో పెట్టుకొని ఆ విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. అలాగే ఒకరిద్దరు మహిళా టీచర్లు తరగతులకు రారని, విద్యార్థులకు కేటాయించిన మెడికల్ గదిలోనే ఉంటూ ఫోన్‌లో మాట్లాడుకుంటూ, సెల్ఫీలు తీసుకుంటూ, పార్టీలు చేసుకుంటున్నారని పలువురు విద్యార్థులు తాజాగా జరిగిన సోషల్ ఆడిట్



అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అంతే కాకుండా ఆ నలుగురు టీచర్లు రాత్రి సమయాల్లో బాలికల హాస్టల్లోకి వెళ్తున్నారని ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం వుంది. ఈ అవినీతి, అక్రమాలలో పీఈటీ కీలక పాత్ర పోషిస్తున్నారని, అంతే కాకుండా అతను అక్కడే ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థినికి మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి గుట్టుగా బాల్య వివాహం చేసుకున్నారని బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అయితే ఆ విద్యార్థిని పెళ్లి అయిన కొన్ని రోజులకు తనను నా భర్త (పీఈటీ) వేధిస్తున్నారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే అప్పుడు దుప్పటి పంచాయతీ చేసి విడాకులు ఇవ్వకుండా మరొక వివాహం చేసుకున్నట్లు అక్కడ పనిచేస్తున్న కొందరు టీచర్లు ద్వారా అందిన సమాచారం. అంతే కాకుండా ఆ నలుగురు టీచర్లు చేస్తున్న అవినీతి, అక్రమాలను స్థానిక విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే వారిని కొందరి పేర్లతో బెదిరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులే ఆరోపిస్తున్నారు. అయితే ఇక్కడ ఆ నలుగురు టీచర్లు చేస్తున్న అవినీతి, అక్రమాల విషయాలు ఆధారాలతో సహా గత శుక్రవారం డీఈవో దృష్టికి వెళ్లాయి. ఇందుకు డీఈవో స్పందించి....గుత్తి డిప్యూటీ డీఈవోను విచార ణకు ఆదేశించారు. విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై ఖచ్చితం గా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వార్తకు తెలిపారు. అలాగే దీని పైన మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌ను వార్త విలేఖరి వివరణ అడగగా.. .ఎన్ఎం ఎంఎస్ ఉచిత కోచింగ్‌కు ఔట్‌సో ర్సింగ్ ఉద్యోగి అయిన పీఈటీ ఫీజు వసూళ్లు చేసిన మాట వాస్తవమేనని, అయితే రూ.మూడు వేలు వసూ ళ్లు చేయలేదని, కేవలం రూ.1500 మాత్ర మే వసూళ్లు చేశారని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లో మేము ఉచితంగా తరగతులు చెప్పడానికి మాత్రమే వెళ్లేవాళ్ళమని, పీఈటీకి జీతం తక్కువ వస్తుందని ఒక ప్రైవేట్ కోచింగ్ సెంట ర్‌ను నిర్వహిస్తుందేవారని, ఇంకొ సారి ఇలా చేయమని వివరణ ఇచ్చారు. ఇదే విషయాన్ని ప్రిన్సిపాల్ గత శుక్రవారం డీఈవోకు కూడా ఫోన్‌లో తెలియజేశారు.

# వైసిపిలోకి శైలు

## - సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న వైసిపి నేతలు

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు జగన్‌మో హన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ శుక్రవారం వైఎస్ఆర్‌సిపి కండువ కప్పుకుని వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆ పార్టీ నాయకులు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను నిలదీయడానికి, రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని వారు విమర్శించారు. ప్రజల తరుపున కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యా యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా వైఎస్ఆర్‌సిపి ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు పూల ప్రసాద్, నాగలగుడ్డం వెంకట రమణ, వెంకటప్ప, శ్రీనివాసులు, బెస్త ఓబులేసు, ఉల్లికల్లు నారాయణ స్వామి, జలాలపురం నాగభూషణం, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం వాటర్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించిన హ్యాపి స్టార్

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

వాటర్ ట్రీట్‌మెంట్ ఇండస్ట్రీస్ ప్రముఖ కంపెనీగా పేరొందిన హెచ్ ఎం వాటర్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారిచే అత్యాధునిక టెక్నాలజీతో అనంతపురం వేణుగోపాల్‌నగర్‌లో వాటర్ ప్యూరిఫైడ్ సిస్టం బ్రాంచ్‌ను బుల్లితెర హాస్య నటుడు, అబ్బా టివి అధినేత, హ్యాపిస్టార్ డాక్టర్ ఎస్.హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీతో ప్రారంభింపజేయడం తమకెంతో ఆనందంగా ఉందని ఎండి పిడుగు శివప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఇటువంటి అతా ్యధునిక టెక్నాలజీతో వాటర్ ప్యూరిఫైడ్ కంపెనీ రావడం అనేది అనంతపురం ప్రజల అదృష్టమన్నారు. ఈహెచ్‌ఎం కాంపోనెంట్స్‌లో హై క్వాలిటీ ప్యూరిఫైడ్ సిస్టంతోపాటు జీరో కాస్ట్ మెయింటెనెన్స్ ఉంటుందని ఎండి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్లాంట్స్ అసోషియేషన్ సభ్యులు రాజశేఖర్, రామ్మోహన్, జగన్, తిరుపతయ్య, లక్ష్మణకుమార్‌లతోపాటు బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఉట్టిఎరిస్వామి, కెవవి.శ్రీనివాస్, ఇతర వాటర్‌పాల ంట్ ఓనర్స్ పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న హ్యాపిస్టార్ హరిప్రసాద్

# 19 నుంచి టిసిసి పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

టిసిసి-2025 టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో యర్ గ్రేడ్ హయ్యర్ గ్రేడ్) పరీక్షలను ఈ నెల 19వ నుంచి 22 తేది వరకు నిర్వహిస్తున్నట్లు డిఈఓ ప్రసాద్‌బాబు, ఏసి గోవిందనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్‌లను ఆన్లైన్‌లో ఉన్న వెబ్ సైట్ చిరునామాలో ఈనెల 10వ తేది నుంచి అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో అనంతపురం పట్టణంలో శారద మున్సిపల్ హై స్కూల్‌లో ఒకటి, కస్తూర్బాయి మున్సిపల్ హై స్కూల్‌లో మరొక సెంటర్‌ని ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు 411 మంది అభ్యర్థులు హాజరవు తున్నారని, ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రమునకు ఒక గంట ముందుగా హాజరు కావాలి. హాల్ టికెట్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఆధార్ కార్డు, పాన్ కార్డు, లేదా డ్రైవింగ్ లైసెన్స్‌ను వెంట తీసుకొని పరీక్షా కేంద్రమునకు హాజరు కావాలన్నారు.

# పురస్కార గ్రహీతకు ఆత్మీయ సన్మానం

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

చేస్తున్న పనిని మరింత శ్రద్ధగా చేస్తే మంచి పేరు సాధించగలరని, కావున చేసే పనిని త్రికరణ శుద్ధిగా చేయాలని, ప్రధానోపాధ్యాయురాలు మణిమాల పేర్కొన్నారు. ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంశాపత్రం పొందిన మర్తాడు కాంప్లెక్స్ సిఆర్‌టి సంధ్య రాణిని సన్మానించారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కోటంక గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మణి మాల ఆధ్వర్యంలో సిఆర్‌టి సంధ్యరాణిని, ఉపాధ్యాయులు నాగరాజు, లక్ష్మినరసింహ, రామకృష్ణ, వెంకటరమణ, వసుంధర, ఆదినరస మ్మ, సురేష్, ఎస్.బాబా, గ్రామస్తులు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.



సిఎంఆర్‌డి సంధ్యారాణిని సన్మానిస్తున్న దృశ్యం

# ఎంపిడిఓ భాస్కర్‌ను కలిసిన టిడిపి నేతలు

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఇటీవల శింగనమల మండల ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరించిన భాస్కర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శింగనమల మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు. ఎంపిడిఓను సత్కరించిన వారిలో టిడిపి మండల నాయకులు గోరంట్ల మారుతినాయుడు, మాసుల్ చంద్రమో హన్, ఉల్లికల్లు రంగారెడ్డి, సి.వెం కటేష్, మొండిపోగుల ఎరిస్వామి, మదిరేపల్లి రమణ, జడేజా, నన్నే, లూలూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ భాస్కర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# సబ్సిడి రుణాల దరఖాస్తుల గడువు పెంపు

## - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న బిసి, ఇబిసి, కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ కులాల వారు సబ్సిడి రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడా నికి గడువు పెంచినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 12వ తేది వరకు దరఖాస్తు చేసు కోవడానికి గడువు పొడిగించినట్లు ఈ అవకాశాన్ని మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



ఎంపిడిఓ భాస్కర్

# 9న వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవం




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిపూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి జి.లక్ష్మినరసయ్య

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కార్మిక శాఖ కమిషనర్, ఆం ధ్రప్రదేశ్ విజయవాడ వారి యొ క్క ఆదేశాలు ప్రకారం ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూ లన దినముగా పాటించవలసిం ది గా డిపూటీ కమిషనర్ ఆఫ్ లే బర్ అధికారి జి.లక్ష్మినరసయ్య ఆదేశించారు. అదే విధంగా జిల్లా న్యాయసే వ సాధికార సంస్థ, అనంతపురం జిల్లా వారి యొక్క సూచనల మేరకు ఈ నెల 7 సాయంత్రం 3 గంటలకు స్తానిక సర్వ శిక్ష అభియాన్ కార్యాలయంలో వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేసినట్లు తెలిపారు.

# సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహోత్స వములను పురస్కరిం చుకొని శుక్రవారం గోడపత్రికలను అనం తపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సం త్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఆహ్వాన పత్రిక కూడా జిల్లా కలెక్టర్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ రటస్ట్ సభ్యులు అశ్వర్థనాయక్, జనరల్ సెక్రెటరీ ఎస్‌సి బాలానాయక్, కోశాధికారి బానోత్ చక్రేనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బాలాజీ నాయక్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగానాయక్, పూజారి రంగలాల్‌నాయక్, ఎం.శివ శంకర్‌నాయక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి సవిత దృష్టికి నాయీబ్రాహ్మణుల సమస్యలు



మంత్రి సవితకు వినతిపత్రం అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

విజయవాడలోని బిసి సంక్షేమ భవన్‌లో ఏర్పాటు చేసిన బిసి కు లాల కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల అవగాహన సమావేశంలో బిసి సంక్షేమ శాఖ సవిత దృష్టికి నా యీబ్రాహ్మణ సమస్యపై ఆంధ్రప్ర దేశ్ నాయీబ్రాహ్మణ సంక్షక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకో టి సదాశివం, డైరెక్టర్లు ఎం .ఆదినారాయణ, సి.విజయ్‌కుమార్, కె.వేణుగోపాల్, కడియాల కొండన్న, ఎం.గంగాధర్, నాగరాజు, లంక రత్నారావు, ఎన్.రమేష్, మున్నంగి శేషగిరి రావు, రమేష్, మూగరాజు తదితరులు వినతిపత్రం అందజేశారు.

# మేదర, కుమ్మరి గ్రూపు సబ్సిడి రుణాలకు దరఖాస్తులు చేసుకోండి


అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

రాష్ట్ర బిసి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా, శ్రీ సత్య సాయి జిల్లాలోని మేదర, కుమ్మరి శాలివాహన కులముల వారికి గ్రూపుగా 3 నుంచి 5 మందితో కూడిన గ్రాపులకు ప్రభుత్వము సబ్సిడి రుణాలను మంజూరు చేస్తుందని, అర్హులైన లబ్దిదారులు ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో సబ్సిడి రుణముల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని పైన మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

# శ్రీ అక్కమ్మగార్ల పరుష వాయిదా..గుడికట్టు పూజారులు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి07ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండ లం రాచానపల్లి పంచాయితీలో గల శ్రీ అక్కమ్మగార్ల పరుషను వాయిదా వేయడం జరిగిందని, గుడికట్టుకు చెందిన వ్యక్తి మరణించిన కారణంగా ఈ నెల 13వ తేది గురువారం జరగవ లసిన శ్రీ అక్కమ్మగార్ల పరుష మహోత్స వ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని,ఈ నెల 15వ తేది సుష్టి అయిపోయే వరకు శ్రీ అక్కమ్మగార్లకు ఎటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించబడవని,అమ్మవారి గుడిలో పూజా కార్యక్రమాలు పున:ప్రారంభించిన తర్వాత పరుష జరుగు తేదిని తెలియజేయడం జరుగుతుందని శ్రీ అక్కమ్మగార్ల గుడికట్టు పూజారులు తెలియజేశారు. ఈ విషయంను రాచానపల్లి పంచాయితీ ప్రజలు,అదే విధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ గమనించగలని వారు తెలియజేశారు.



శ్రీ అక్కమ్మ గార్లు

# పాస్టర్ షాలేమ్‌రాజు మృత్తి తీరని లోటు

## జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.



పాస్టర్ షాలేమ్ రాజు భౌతిక కాయానికి నివాళ్ళుర్పిస్తున్న పాస్టర్స్.

అనంతపురం రూరల్.ఫిబ్రవరి07 ప్రభాతవార్త:

పాస్టర్ షాలేమ్‌రాజు మృత్తి తీరని లోటని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు, అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ షాలేమ్‌రాజు బికెఎస్‌లో దైవసేవకుడుగా పనిచేస్తు అక్కడి సేవకుల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరిగిందని అలాంటి వ్యక్తి గురువారం మృతి చెందడాన్ని జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో పాటు పాస్టర్స్ అందరూ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. శుక్రవారం జిఆర్ ఆనంద్, పాస్టర్ మనేష్షే,రూఫస్ కుమార్,శాంతవర్దన్,లాభను సుధాకర్,వైపి.బాబు,వాసు అనిల్ కాంత్,అబ్రహం,యాకోబు,సాల్మన్‌తో పాటు అనేక మంది పాస్టర్స్‌తో కలసి షాలేమ్‌రాజు బౌతిక కాయానికి నీవాళ్ళులర్పించి కుటుంబ సభ్యులను పరామరి ్శంచి ఆధైర్యపడకండి మీకు ఆ యేసుప్రభుకృపాతో పాటు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలియజేసి భూస్థాపిత కార్యక్రమ నిమితం అసోసియేషన్ తరుపున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# రేపు అనంతపురంలో పుస్తకావిష్కరణ సభ

అనంతపురం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదో తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్జీవో హోంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దివంగత డాక్టర్ జూపల్లి ప్రేమ్ చంద్ గారి “ఆధునిక తెలుగు వచన కవిత్వం విభిన్న ధోరణులు“ పుస్తకావిష్కరణ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, బండి నారాయణస్వామి, తూముచర్ల రాజారాం, గౌతమ్, జూపల్లి రాజేశ్వరి, బి ఈశ్వరరెడ్డి, ఉప్పరపాటి వెంకటేశులు తదితరులు హాజరయ్యే ఈ సభకు సాహితీవేత్తలు , వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు, సాహిత్య అభిమానులు, జూపల్లి ప్రేమ్ చంద్ అభిమానులు, విద్యార్థులు, పుర ప్రముఖులు హాజరై సభను విజయవంతం చేయాలని, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నానీల నాగేంద్ర , జూపల్లి శంతన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి.

## మాజీ ఎంపి గోరంట్ల మాధవ్,బిసి నాయకులు ధనుంజయయాదవ్.



నూతన వధువరులతో మాజీ ఎంపి గోరంట్ల మాధవ్,బిసి నాయకులు ధనుంజ యయాదవ్,తదితరులు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి07ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన కేసి తులసమ్మ, మల్లికార్జున దంపతుల కుమా రుడు కేసి మనీష్,మేఘన విహహానికివైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ,మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, బిసి నాయకులు ధనుంజయయాదవ్.ఎర్రిస్వామిరెడ్డి,తాటిచెర్ల సర్పంచ్ అమర్ నాథ్‌రెడ్డి,వైకాపా నాయకులు బోయ రాజా రాం,నాగిరెడ్డి ,రమేష్,కురుబ ముత్యాల్, మోహన్‌బాబు,లక్ష్మయ్య,సోముశేఖర్ హాజరై నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలని ఆశీర్వాదించారు.

CHANGE OF NAME

I TADPATRI MOHAMMED SAQIB R/O: 28-264, GANDHI BAZAR, BOYA STREET, BASAVANNA KATTA, OLD TOWN, ANANTAPUR-515001 CHANGED MY NAME AS TADIPATRI MOHAMMAD SAQIB S/O TADIPATRI MOHAMMAD ANSAR BASHA.

(TH_HEERALAL)

I, TADPATRI MOHAMMED TABUSUM R/O: 28-264, GANDHI BAZAR, BOYA STREET, BASAVANNA KATTA, OLD TOWN, ANANTAPUR-515001 CHANGED MY NAME AS TADIPATRI MOHAMMAD TABASSUM W/O TADIPATRI MOHAMMAD ANSAR BASHA.

(TH_HEERALAL)

I MARITADU TABUSUM R/O: 28-264, GANDHI BAZAR, BOYA STREET, BASAVANNA KATTA, OLD TOWN, ANANTAPUR- 515001 ROAD CHANGED MY NAME AS TADIPATRI MOHAMMAD TABASSUM W/O TADIPATRI MOHAMMAD ANSAR BASHA.

(TH_HEERALAL)

I TADPATRI MOHAMMED ANSER BASHA R/O: 28-264, GANDHI BAZAR, BOYA STREET, BASAVANNA KATTA, OLD TOWN, ANANTAPUR-515001 CHANGED MY NAME AS TADIPATRI MOHAMMAD ANSAR BASHA S/O: TADPATRI MOHAMMED YASEEN SAHIB

CHANGE OF NAME

I, BANALA VIJAYA LAKSHMI, (Old Name) D/o. BANALA NARAYANA REDDY, R/o. D. No. 26-4-295, Thyagaraja Nagar, Hindupur, Sri Sathya Sai Dist., A.P. changing my name from BANALA VIJAYA LAKSHMI (Old Name) to SUNKU VIJAYA LAKSHMI (New Name). Henceforth I am being called as SUNKU VIJAYA LAKSHMI for all purpose.

CHANGE OF NAME

I, Vidapanakal Mohammad Firdous (old name) s/o Vidapanakal Naseer hussen, Door No: 14-2-90/1, Vasavi kalyana mandapam, 14th ward, Uravakonda, Ananthapur (District), Andhra pradesh, Pin: 515 812. I Changing My Name from Vidapanakal Mohammad Firdous (old name) to Vidapankal Mohammad Firdous (New Name) Hence forth I am being called as Vidapankal Mohammad Firdous for all purpose

